నమస్తే తెలంగాణ



ఎంపీ వెంకటేశ్ నేతకానికి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

## తిమ్మాపూర్‌లో ఎంపీ పర్యటన

జన్నారం, డిసెంబర్ 17: మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో పెద్దపెల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేశ్‌నేతకాని అదివారం పర్యటించారు. స్వగ్రామానికి చేరుకున్న ఎంపీకి సర్పంచ్ జాడి గంగాధర్‌తో పాటు గ్రామస్తులు బొకెను అందించి స్వాగతం పలికారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని పరిష్కరించేంకు కృషి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో హైకోర్టు లాయర్ రాజేశ్ నేత, సిడాం చంద్రయ్య, వెంకటస్వామి, మల్లయ్య, పాల్గొన్నారు.

# పర్యాటక రంగం అభివృద్ధి చెందాలి

- తప్పని సరిగా గైడ్లను నియమించాలి
- కమ్యూనిటీ రిలేషన్‌షిప్‌ను పెంచుకోవాలి
- వన్యప్రాణుల వల్ల నష్టం జరిగితే పరిహారం ఇవ్వాలి
- యావత్‌మాల్‌కు చెందిన అటవీ సంరక్షకుడు రంజాన్ విరాణి



మాట్లాడుతున్న రంజాన్ విరాణి

జన్నారం, డిసెంబర్ 17: కవ్వాల్ టైగర్ రిజర్వుడు ఫారెస్ట్‌లో పర్యాటక రంగం అభివృద్ధి చెందితే పెద్దపులి దానంతట అదే వస్తుందని మహారాష్ట్రలోని యావత్‌మాల్ జిల్లాకు చెందిన అటవీ సంరక్షణ అధికారి(వైల్డ్‌లైప్ వార్డెన్)రంజాన్ విరాణి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని అటవీశాఖ కమ్యూనిటీ హాల్‌లో నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లాకు చెందిన అటవీ శాఖ రేంజ్ అధికారులు, డీఆర్వో, సెక్షన్, బీట్ అధికారులు, బేస్ క్యాంప్ సిబ్బందికి ఆదివారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. పర్యాటక రంగం అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా గైడ్స్‌ను నియమించడంతో పాటుగా అడవుల్లో నివసించే వారితో సత్సంబంధాలను కలిగి ఉండాలని సూచించారు. పర్యాటకుల కోసం ప్రత్యేకమైన రోడ్లు వేయకుండా, ఆయా గ్రామాల నుంచి వారు వెళ్లేలా చూస్తే అడవుల్లో నివసించేవారికి కొంత ఉపాధి లభిస్తుందని తెలిపారు. వన్యప్రాణుల వలన నష్టపోయిన వారందరికీ నష్టపరిహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రేంజ్ ఆఫీసర్లు హఫీసొద్దీన్, రవి, గూల్బా మొయినొద్దీన్, ఎక్బాల్, శంకర్, రామకృష్ణ, జీ చంద్రశేఖర్, వైల్డ్ లైఫ్ బయోలా జికలిస్ట్ జే ఎల్లాం, డీఆర్వోలు, సెక్షన్, బీట్ ఆఫీసర్లు, బేస్‌క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.



తాండూర్ శివారులో కోతకు వచ్చిన వరి పంట

## కనుచూపు మేర పసిడి పంట

తాండూర్, డిసెంబర్ 17: భూమికి బంగారు రంగేశారా అన్నట్లు కనిపిస్తున్నది ఈ చిత్రం. కేసీఆర్ ప్రభుత్వ పాలనలో పుష్కలంగా సాగు నీటి వనరులను అందుబాటులోకి తీసుకురావడంతో వరి సాగు విస్తీర్ణం గణనీయంగా పెరి గింది. పడావు భూములు సైతం సాగులోకి వచ్చాయి. తాండూర్ శివారులో ఎక్కడ చూసినా కోతకు వచ్చిన వరి పంట బంగారు వర్ణంతో మెరుస్తూ కనువిందు చేస్తున్నది.



శ్రీ గోపాలకృష్ణ మఠంలో రథోత్సవానికి మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

## వైభవంగా గోపాలకృష్ణ మఠం రథోత్సవం

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 17: జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ గోపాలకృష్ణ మఠం జాతర రథోత్సవం కనుల పండువగా సాగింది. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ఆలయం నుంచి ప్రారంభమైన రథయాత్ర పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగింది. మఠాధిపతి యోగానంద సరస్వతి ఆధ్వర్యంలో రథోత్సవాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రత్యేక పూజలు చేశారు. పండితుల ఆశీర్వాదాలు స్వీకరించారు. భక్తులు పాల్గొన్నారు.



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు



జన్నారంకు చేరుకున్న సైక్లింగ్ సభ్యుల బృందం

## సైక్లింగ్‌తో మానసిక ప్రశాంతత

- ఆరోగ్యానికి మేలు: రాండోనర్స్ గ్రూపు సభ్యులు
- కరీంనగర్ నుంచి 300 కి.మీ సైకిల్ యాత్ర

జన్నారం, డిసెంబర్ 17: సైక్లింగ్‌తో మనస్సు ప్రశాంతంగా ఉంటుందని కరీంనగర్‌కు చెందిన రాండోనర్స్ గూపు సభ్యులు రవీందర్, పరుశురాం, శ్రీనివాస్, వంశీ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రానికి చేరుకున్న సైకిల్ యాత్ర సభ్యులు మాట్లాడారు. యువత చిన్న వయస్సులోనే చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారని, వారిలో మార్పును కోరుతూ ఈ 3 వందల కిలో మీటర్ల సైకిల్ యాత్రను చేపట్టినట్లు తెలిపారు. యువత వ్యాయామం అలవాటు చేసుకోవాలని కోరారు. ముదుగా కరీంనగర్ నుంచి నిర్మల్ జిల్లాలోని కడెం, మంచిర్యాల జిల్లాలోని జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట, మంచిర్యాల, రామగుండం మీదుగా కరీంనగర్‌కు చేరుకోనున్నట్లు తెలిపారు

# గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్
- ఆదిలాబాద్ మాజీ ఎమ్మెల్యే , బీజేపీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్నతో కలిసి పర్యటన



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్, పక్కన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న

తాంసి(తలమడుగు), డిసెంబర్ 17: బోథ్ నియోజకవర్గంలోని గ్రామాలాభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. తలమడుగు మండలంలోని ఝరి గ్రామంలో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని అన్నారు. ఝరి గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సబ్ స్టేషన్ ఏర్పాటుతోపాటు శివాలయానికి ప్రహరీ, సవారీ బంగ్లా షెడ్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల్లో మొదటగా రూ.500కే గ్యాస్ సిలిండర్, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను ఝరి గ్రామస్తులు, బీఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మాజీ ఎంపీ గొడం నగేశ్, బీఆర్ఎస్ నాయకులు సంజీవ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, మేకల రవికాంత్, సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, నగేష్, పొచ్చన్న, గడుగు గంగన్న పాల్గొన్నారు.

### అబద్ధాలు కాంగ్రెస్ పార్టీకే సాధ్యం

తాంసి(తలమడుగు), డిసెంబర్ 17: కాంగ్రెస్ పార్టీ నాయకులు రెండు హామీలు పూర్తి చేశామని అబద్ధాలు ఆడుతున్నారని ఆదిలాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. ఆదివారం ఝరి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ఏదైతే ఆరు గ్యారంటీలని ప్రజలకు హామీ ఇచ్చిందో తూచా తప్పకుండా నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి డిసెంబర్ 9న రైతులకు రూ.2 లక్షల రుణాలు మాఫీ చేస్తామని ప్రకటించారని, ఏమైందని ప్రశ్నించారు. ఒక్క గ్యారంటీ కూడా సక్రమంగా అమలు చేయక ముందే రెండు గ్యారెంటీలు పూర్తి చేశామని ప్రజలకు అబద్ధం చెప్పడం కాంగ్రెస్ పార్టీ నాయకులకే సాధ్యమని అన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేయకపోతే బీఆర్ఎస్ పార్టీ ఉద్యమం చేపడుతుందని హెచ్చరించారు.

### విఠలేశ్వరాలయంలో ఎమ్మెల్యే పూజలు

ఇచ్చోడ, డిసెంబర్ 17: మండల కేంద్రంలోని విఠలేశ్వర ఆలయాన్ని ఆదివారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశా రు. ఈ సందర్భంగా అనిల్ జాదవ్‌ను శాలువాతో సన్మానించి, శుభా కాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు ఏను గుల కృష్ణారెడ్డి, ఎంపీపీ నిమ్మల ప్రీతం రెడ్డి, బీఆర్ఎస్ నా యకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.